తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 ఏళ్ళ ప్రస్థానం
వార్షికోత్సవం
1996 - 2026

# ఉన్నతి నిధుల నిగ్గు తేల్చండి!

**- అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**



సూళ్లూరుపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త: పేదరిక నిర్మూలనలో భాగంగా మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసే ప్రక్రియలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు సెర్ఫ్ ప్రాజెక్ట్ పేరుతో గతంలో 13 జిల్లాల్లో ప్రవేశపెట్టిన ఉన్నతి పథకం నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి నిగ్గు తేల్చాలని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అసెంబ్లీలో మంగళవారం గళమెత్తారు. మహిళలపై ఉన్న ప్రత్యేక అభిమానంతో దివంగత నేత ఎన్టీఆర్ అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందుకు సంబంధించి 13 జిల్లాలలో జిల్లాకు 10 కోట్ల చొప్పున 130 కోట్ల రూపాయలను మంజూరు చేశారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలు వడ్డీ లేని రుణాలను లక్ష రూపాయల నుండి మూడు లక్షల వరకు తీసుకొని వాటిని 36 వాయిదాలలో చెల్లించే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం అజయ్ పథకం కింద 40 శాతం రాయితీలు కూడా అందజేసే విధంగా ఈ పథకానికి రూపకల్పన చేసినట్లు చెప్పారు. మహిళలు తీసుకున్న రుణాలను కిరణా కొట్టులను, టిఫిన్ సెంటర్లను, కూరగాయల అంగళ్లను పెట్టుకునేందుకు, ఇతర చిరు వ్యాపారాలను చేసుకొనేందుకు ఉపయోగించుకొనే విధంగా నిబంధనలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ఈ ప్రాజెక్టుకు పిఓలు, ఏపీడీలను ప్రభుత్వం నియమించిందని వివరించారు. అనంతరం ఎస్సి, ఎస్టి మహిళలు ఈ పథకం కింద రుణాలను తీసుకున్నారని వీటిని వారు చెల్లించామని చెబుతున్నారని కాగా ఈ విషయంలో ఎటువంటి పూర్తిగా సమాచారం లేదని దీంతో ఈ పథకం విషయంలో అనుమానాలు ఉన్నట్లు ఆమె అభిప్రాయపడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే సమగ్ర దర్యాప్తు చేసి ఈ నిధులను ఎస్సి, ఎస్టి మహిళ అభ్యున్నతికి ఉపయోగించాలని కోరారు.

## నిర్మాణ పనులను...
# త్వరితగతిన పూర్తి చేయాలి

**: తిరుపతి జిల్లా కలెక్టర్ డా॥ ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 18 ప్రభాతవార్త : రైల్వే ప్రాజెక్ట్,భూసేకరణ, జాతీయ రహదారులు పనులు శ్రీ సిటీ ఫేస్ 2, ఎల్ జి ఫేస్2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడు పేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి, రాయల్ ఎంఫిల్డ్ కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పోర్ట్ పనులు, శ్రీసిటీ ఫేస్ 2, ఎల్ జి ఫేస్2, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, తిరుపతి, నెల్లూరు చెన్నై నేషనల్ హైవేపిడిలు, వెంకటేశ్వర్లు, రమేష్,రవీంద్రరావు, రైల్వే ప్రాజెక్టు అధికారి, సదరన్ రైల్వే అధికారి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, టిటిడి వెల్ఫేర్ అధికారి, ఎస్ఈ ఇరిగేషన్, ఆర్అండ్ బి ఎస్ఈ రాజా నాయక్, పంచా యతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ ఫేజ్ 2, ఏపిఐఐసి లోని ఎల్ జి ఫేజ్ 1,2,3 శ్రీ సిటీ ఫేజ్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, రాయల్ ఎంఫిల్డ్ ప్రాజెక్టులకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, విసిఐసి రోడ్డు, ఏపిఐఐసి ప్రాజెక్ట్స్,వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి శ్రీకాళహస్తి, ఏర్పేడు పూడి, గుమ్మడి పూండిగూడూరు, గూడూరురేణిగుంట, పాకాల తిరుపతి, తిరుపతి కాట్పడి అర్కోణం రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను, దుగ్గ రాజపట్నం, వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట- రేణిగుంట, రేణిగుంట కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.

జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యతతో పనులు పూర్తి కావాలని అన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్అండ్బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఇస్సూర్, కరకంబాడి, ఎమ్ ఐజి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. వడమాలపేట, ఏర్పేడు మండలాలలో పాదిరేడు అరణ్యం, పల్లం గ్రామాల నందు టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా త్వరిత గతిన చర్యలు తీసుకొని పూర్తి చేయాలన్నారు ఈ సమావేశంలో శ్రీకాళహస్తి,సూళ్లూరుపేట ఆర్డీఓలు, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్రరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్. ఈ చంద్రశేఖర్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అధికారి రాంప్రసాద్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు, సెక్షన్ అధికారులు భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గంగమ్మ తల్లి జాతర మహోత్సవం



రేణిగుంట, ఆగస్టు 18ప్రభాతవార్త: రేణిగుంట పట్టణంలో భక్తుల పాలిట కొంగుబంగారంగా కొలువైన శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారిని దర్శించుకునేందుకు రేణిగుంట మండలంతో పాటు కడప,నెల్లూరు,చిత్తూరు జిల్లాల నుంచి, తమిళనాడు రాష్ట్రం నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన గంగమ్మ తల్లిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భారీగా భక్తులు తరలిరావడంతో అమ్మవారి దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పట్టింది. జాతర నిర్వాహ కుడు, ఆలయ చైర్మన్ సోలా మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనం సులభంగా జరిగేందుకు బారికేడ్లు, ఎండ తీవ్రత నుంచి రక్షణకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. చైర్మన్ సోలా మల్లికార్జున్‌రెడ్డి, కమిటీ సభ్యులు సదాశివరెడ్డి, వీఆర్ రావణన్, జ్యోతి నారాయణ, ఉమేష్, ఎంజీ రెడ్డి అభ్యర్థన మేరకు పోలీసులు ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. కేరళ బ్యాండ్ మేళాలు, మంగళ వాయిద్యాలు, నూతనంగా ఏర్పాటైన దుకాణాలు, రంగుల రాట్నాలు, జెయింట్ వీల్, కొలంబస్ తదితరాలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అర్బన్ సీఐ జయచంద్ర, రూరల్ సీఐ మంజునాథ్‌రెడ్డి పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులతో పాటు శ్రీకాళహస్తి తదితర ప్రాంతాల నుంచి పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలను మోహరించారు. భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. వైద్యులు డాక్టర్ చక్రపాణి నేతృత్వంలో భక్తులకు వైద్య సేవలు అందించారు.

# ప్రభుత్వ కార్యాలయాలు తరలివెళ్తుంటే... ఎమ్మెల్యే ఏం చేస్తున్నట్లు!

**- కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయం ఎదుట వైకాపా ధర్నా**




కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయం ఎదుటవిజయానందరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

చిత్తూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త: జిల్లా కేంద్రం చిత్తూరు నుండి ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయం తిరుపతికి తరలి వెళ్ళకుండా చర్యలు తీసుకుంటామని ఉద్యోగులకు హామీ ఇచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ప్రస్తుతం చిత్తూరు నుండి ప్రభుత్వ కార్యాలయాలు తిరుపతికి తరలివెళ్తుంటే ఏం చేస్తున్నట్లు అని చిత్తూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఎంసి విజయానందరెడ్డి ప్రశ్నించారు. చిత్తూరులో వున్న కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయం తిరుపతికి తరలించడంను నిరసిస్తూ మంగళవారం ఎంసి విజయానందరెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు కట్టమంచిలోని కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎంసి విజయానందరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంగా వున్నప్పటి నుండి చిత్తూరుకు ప్రాముఖ్యత వుందని, అయితే రెండేళ్ళ క్రితం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చిత్తూరు ప్రాధాన్యతను తగ్గిస్తూ పలు నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. ప్రస్తుతం చిత్తూరులో వున్న కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమీషనర్ జిఎస్టీ కార్యాలయంతో పాటు ఎక్సైజ్ కమీషనర్ కార్యాలయాలను తిరుపతికి తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇక్కడ వున్న ప్రభుత్వ కార్యాలయాలను తిరుపతికి తరలిస్తే చిత్తూరు ప్రాముఖ్యత తగ్గుతుందని ఉద్యోగ సంఘాల నాయకులు ప్రస్తుత ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్‌నాయుడును కలిసి విన్నవిస్తే చిత్తూరు నుండి ఒక్క కార్యాలయం తిరుపతికి తరలి వెళ్ళకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారన్నారు. అయితే ప్రస్తుతం చిత్తూరు నుండి ప్రభుత్వ కార్యాలయాలు తిరుపతికి తరలిస్తుంటే ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ఎంసి విజయానందరెడ్డి నిలదీశారు. రాష్ట్రంలో ఐదేళ్ళ పాటు అధికారంలో వున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తూరు అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టడంతో పాటు బెంగళూరు-తచ్చూరు హైవే మంజూరు చేసి ఆ రోడ్డు చిత్తూరు మీదుగా వెళ్ళే విధంగా చర్యలు తీసుకుందన్నారు. అలాగే దీర్ఘకాలం పాటు మూత పడ్డ విజయ పాల డెయిరీ అప్పటి సిఎం గుజరాత్ రాష్ట్రంలోని ఆమూల్ సంస్థలో ఒప్పందం చేసుకుని మళ్ళీ చిత్తూరు విజయా డెయిరీని పునఃప్రారంభించడానికి చర్యలు తీసుకున్నారన్నారు. చిత్తూరు నుండి ప్రభుత్వ కార్యాలయాలు తిరుపతికి తరలి వెళ్ళకుండా పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాలు ఐక్యమై పోరాటం సాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చురుకైన పాత్ర పోషించి చిత్తూరు నుండి ఒక్క ప్రభుత్వ కార్యాలయం తిరుపతికి తరలించకుండా కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞాన జగదీష్, గాయత్రిదేవి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుర పోరుకుసై....ప్రతిష్ట కోసం టిడిపి, పట్టు కోసం వైసిపి

సూళ్లూరుపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల సంఘంతో బాటు ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పురపోరుకు రంగం సిద్ధం అవుతుంది. ప్రతిష్ట కోసం అధికార టిడిపి, పట్టు కోసం ప్రతిపక్ష వైసిపిలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఇప్పటికే బూత్ లెవెల్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి కార్యకర్తలను మున్సిపల్ కథన రంగానికి కార్యోన్ముఖులను చేస్తున్నారు. 2011లో సూళ్లూరుపేట పంచాయితీ మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన తర్వాత ప్రస్తుతం జరగనున్నది మూడవ ఎన్నిక ప్రథమంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి, వైసిపి, కాంగ్రెస్ పార్టీలు పోటీ చేయగా పోటా పోటీగా జరిగిన ఈ ఎన్నికల్లో అతి కష్టం మీద చైర్మన్ పీఠాన్ని తెలుగుదేశం పార్టీ దక్కించుకుంది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన రెండవసారి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నామమాత్ర పోటీ చేయగా ప్రతిపక్ష టిడిపి కేవలం అప్పటి పరిస్థితుల దృష్ట్యా 7 వార్డులు మాత్రం పోటీ చేసింది. ఏకపక్షంగా జరిగిన ఈ ఎన్నికల్లో టిడిపి ముందుగానే చేతులెత్తేయడంతో ఒక్క వార్డు మాత్రం టిడిపి గెలుచుకోగా 25వార్డులకుగాను 24 వార్డులు వైసిపి దక్కించుకుని చైర్మన్ పదవిని వైసిపి దక్కించుకుంది. రిజర్వేషన్లపై సర్వత్ర ఉత్కంఠ, మున్సిపల్ రిజర్వేషన్లపై సర్వత్ర ఉత్కంఠత నెలకొని ఉంది. ప్రథమంగా ఎస్సి మహిళకు చైర్మన్ పదవి రిజర్వ్ అయింది. కాగా రెండవసారి మాత్రం ఓసి జనరల్‌గా రిజర్వేషన్ వచ్చింది. ప్రస్తుతం ఏ కులానికి సంబంధించి రిజర్వేషన్ ఖరారు అవుతుందా అని ప్రధాన పార్టీలు ఉత్కంఠభరితంగా ఎదురుచూపులు చూస్తున్నాయి. ఒకవైపు బీసీ జనరల్, అంటూ మరోవైపు ఓసిగా తిరిగి కొనసాగిస్తారనిపెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. దీనికి తోడు ఎన్నికలు ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహిస్తారని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించుకునేందుకు ప్రధాన పార్టీలు సిద్ధమవుతున్నాయి. 2024లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టిడిపికి సుమారు తొమ్మిది వేలకు పైగా మున్సిపాలిటీ పరిధిలో ఆధిక్యత లభించింది. ప్రస్తుతం ఆధిక్యత అలాగే కొనసాగుతుందా లేక ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రతిపక్ష వైసిపి ఇందుకు తగ్గట్టుగా పట్టు కోసం పోటీ ఇవ్వగలుగుతుందా అనే అంశంపై జోరుగా పట్టణంలో చర్చలు జరుగుతున్నాయి.

## అడ్డదారి దర్శనాలతో....
# భక్తుల ఆగ్రహావేశాలు!

**-గేట్ల వద్ద ఓ సభ్యురాలి పెత్తనం,కుములుతున్న సిబ్బంది**



శ్రీకాళహస్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఓ వైపు అడ్డదారి దర్శనాలపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలో ఉద్యోగుల విధి నిర్వహణలో ఓ బోర్డు సభ్యురాలి ప్రమేయంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ పరిపాలనలో సూచనలు,సలహాలు ఇవ్వటానికి నియమించిన సలహా మండలి తమ బాధ్యతలేమిటో మరచి గేట్ల వద్ద నిలబడటం తమకు సిబ్బంది నమస్కారాలు పెట్టాలని హుకుం జారి చేయటం అతిథి గృహాల్లో తనకొక గది, తన బంధువుకు మరో గది అనుభవిస్తూ ఆలయంలోనే తిష్ట వేసి పెత్తనం చెలాయించటం పట్ల సిబ్బంది కుములుతున్నారు. ఇక అడ్డదారి దర్శనాలపై ఎప్పటికప్పుడు పాలకులు కొరడా అంటూ ప్రకటనలు చేస్తున్నా ఆచరణలో అమలు జరగటం లేదు. దళారుల సంఖ్య నాయకులు ప్రకటనలు చేసినప్పుడల్లా పెరుగుతుంది. కట్టడి కనుచూపు మేరలో కనబడటం లేదు. దాంతో ఇక్కడ అధికారులు,సిబ్బంది పేరుకు మాత్రమే ఉద్యోగం అన్నట్లు మారారు. ఇక ఆలయ ఇఓ పరిపాలన కేవలం సీటుకే పరిమితమైంది. ప్రతి రోజూ ఆలయంలో కలయతిరుగుతున్నా అడ్డదారి దర్శనాలపై కట్టడి లేకపోవటం పరిపాలనా తీరుకు అద్దం పడుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో పరిపాలనా స్థంభించింది. ఇక్కడ అధికారులు,సిబ్బంది కంటే ఉచిత సేవకులు,అడ్డదారిలో నియమించబడిన వారికి ఎలాంటి అధికారంలేకున్నా వారే తిరుగులేని పెత్తనం చెలాయిస్తు చెలామణి అవుతున్నారు.

**దళారులను చూస్తే జడుసుకుంటున్న ఉద్యోగులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయం రాజకీయ నాయకుల అనుచరులకు ఉపాధి కేంద్రంగా మారింది. గతంలో ధర్మకర్తల మండలిలో సభ్యులు అధికారం కోసం ప్రాకులాడే వారు. తమ పలుకుబడి కోసం పైరవీలు చేసే వారు. అయితే ఈ సారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఒక్కొక్క సభ్యునికి పిఏలు, తమ అనుచరులకు ఆలయంలో ప్రవేశంతో పాటు అధికారం అన్నట్లు మారారు. ఎవరికి వారు అన్నట్లు మారింది. ఈనేపథ్యంలో చైర్మెన్ కూడా తమ పలుకుబడి కోసం అనుచరులకు ఉపాధిగా నియమించుకోవటంతో సభ్యులు పటుబట్టి నియమించుకున్నట్లు విమర్శలు,ఆరోపణలు వినబడుతున్నాయి. ఇక శ్రీకాళహస్తీశ్వ రాలయంలో దర్శనాలకు సంబంధించి కొందరు దళారులు గుంపులు గుంపులుగా తీసుకొచ్చినపుడు ఎవరైనా ఉద్యోగి పొర బాటును ఆపితే 'అన్నతో మాట్లాడు అంటూ ఫోన్' ఇవ్వటంతో సిబ్బంది నిస్సహాయు లౌతున్నారు. అంతేకాక గతంలో చోటు చేసుకున్న సంఘటనలతో మనకెందుకు? బయట పోతే ఎవరు ఎక్కడ ఎలా తంతారో తెలియని స్థితీ అంటూ దాటుకుంటున్నారు.

**పాలకుల ప్రకటనలకు, ఆచరణకు పొంతనెక్కడ?**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారులకు చెక్‌పెడుతున్నామని పాలకులు ప్రకటనలు చేస్తున్నారు. అయితే వారి ప్రకటనలకు ఆలయంలోజరుగుతున్న సంఘటనలకు పొంతన కుదరటం లేదు. నాయకుడు తనకు ఇచ్చినంత గుర్తింపు సభ్యులకు ఇవ్వాలని ప్రకటించటంతో మనల్ని ఆపేదెవరు? అన్నట్లు బోర్డు సభ్యుల అనుచరులు రెచ్చిపోతున్నారు. ఇక్కడ ఎవరెవరో? తెలియని స్థితి చోటు చేసుకుంది. ఆలయంలో ఎవ్వరిని లెక్కచేయని ఉద్యోగులు కూడా తొకముడిచి నట్లు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. ఆలయంలోని గేట్ల వద్ద ఓ సభ్యురాలి తీరు స్థానిక భక్తులకు మింగుడు పడటం లేదు. ఆమె గర్భగుడి వద్ద నిల్చుని ఎవర్ని పంపాలో ఎవరిని ఆపాలో అన్నట్లు వ్యవహారించటం. దళారులకు ఎర్రతివాచి పరచటంతో భక్తులు గేట్ల వద్ద ఉన్న సిబ్బందిపై విరుచుకుపడుతున్నారు. మరి ఈ పరిస్థితిపై ప్రభుత్వం దృష్టిపెడుతుందో లేదో అని పరిశీలకులు చర్చించుకుంటున్నారు.

## ప్రజా పిర్యాదులను క్షేత్రస్థాయిలో...
# పరిశీలించి పరిష్కరించండి : కమిషనర్



చేపల మార్కెట్‌ను పరిశీస్తున్న కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 18 ప్రభాతవార్త: ప్రజా పిర్యాదుల పరిష్కారం వేదికలో ప్రజల నుండి అందే ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారం వేదికలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను మంగళవారం ఉదయం కమీషనర్ పరిశీలించారు. ముందుగా చేపల మార్కెట్‌ను పరిశీలించి దుర్వాసన రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ వ్యాపారులను ఆదేశించారు. లీలా మహల్ సమీపంలో ఉన్న జంతు వధశాలను పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. జంతు వధశాలలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వినాయక సాగర్ వద్ద గల చెత్త తరలింపు కేంద్రాన్ని పరిశీలించి, శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. శ్రీపురం కాలనీలో డ్రైనేజి కాలువలను పరిశీలించి, చెత్తచెదారం లేకుండా శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించాలని తెలిపారు. డ్రైనేజి కాలువలు లేని ప్రాంతాల్లో తాత్కాలిక కాలువలు ఏర్పాటు చేసి మురుగునీరు సజావుగా వెళ్లేలా చూడాలని తెలిపారు. మెడిగో హాస్పిటల్ వీధిలో మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను పరిశీలించి వారి సిబ్బందితో సమన్వయం చేసుకుని మెరుగ్గా పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

# సోనోవిజనులో దొంగలించిన... అంతరాష్ట్ర దుండగులు అరెస్ట్

**-1.5 కోట్లు విలువ చేసే 195 మొబైల్ ఫోన్లో, ఐదు ట్యాబ్స్ స్వాధీనం -ఆరు రోజుల్లోనే చేదించి శభాష్ అనిపించుకున్న తిరుపతి క్రైమ్ పోలీసులు -ఇకపై పెద్ద వ్యాపారులు విటల్ ఇన్స్టాలేషన్ తప్పనిసరి**



తిరుపతి క్రైమ్, ఆగస్ట్ 18 ప్రభాతవార్త: గత ఆరు రోజుల క్రితం సినీ పక్కిలో మొబైల్ షోరూం గోడకు కన్నం వేసి సుమారు రెండు కోట్ల విలువ చేసే మొబైల్ ఫోన్లు ట్యాబ్లు దొంగలించిన అంతరాష్ట్ర దుండగులను తిరుపతి పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన పాత్రికేయ సమావేశంలో తిరుపతి ఎస్పి సుబ్బరాయుడు సోనోవిజన్ దుండగుల అరెస్టు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్.పి ప్రకటన మేరకు తిరుపతి జిల్లా క్రైమ్ డి.ఎస్.పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పరిచారు. జార్ఖండ్, నాగ్‌పూర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు ప్రత్యేక బృందాల తరలించారు. అనంతరం ఇతర రాష్ట్రాల పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ దర్యాప్తును వేగవంతం చేసారు. తరువాత నిందితులు బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతానికి చేరుకునేలోపే పశ్చిమ బెంగాల్‌లోని ఫరక్కా సమీపంలో ముగ్గురు ప్రధాన నిందితులతో పాటు ఒక రిసీవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తిరుపతిలో మరో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 20 మొబైల్ ఫోన్లు, ట్యాబ్ స్వాధీనం చేసుకున్నారు. తర్వాత నిందితులైన జార్ఖండ్ రాష్ట్రానికి సంబంధిత ఆలమ్ షేక్, బసీరుద్దీన్ షేక్, టోనిక్ షేక్, అనిల్ షేక్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన అష్మోల్ హక్ అరెస్టు చేసి సంబంధిత కేసు నమోదు చేశారు.

**- తిరుపతి పోలీసుల ప్రగతి: జిల్లా ఎస్పీ అభినందనలు:**

అత్యంత స్వల్ప వ్యవధిలోనే కేవలం ఆరు రోజుల్లోనే ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన తిరుపతి అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, పర్యవేక్షణలో కేసును ఛేదించిన ఇన్‌స్పెక్టర్లు శివకుమార్‌రెడ్డి, అబ్బన్న, ఎస్ఐలు నాగార్జునరెడ్డి, సుబ్బారెడ్డి, చిరంజీవి, సిబ్బంది మోహన్ కుమార్, చంద్రశేఖర్, గౌస్ ఆరిఫ్, మునిరాజు, గోపికృష్ణ, మురళిలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, తగిన రివార్డులను అందజేశారు. పెద్ద షాపింగ్ మాల్‌లో ఇకపై విటల్ ఇన్స్టాలేషన్ తప్పనిసరి అని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు అన్నారు. షాపింగ్ మాల్, షోరూం యజమానులు ఉద్దేశించి గత అనుభవాలన్నీ దృష్టిలో ఉంచుకుని పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్‌లో విటల్ ఇన్స్టాలేషన్ తప్పనిసరి అమర్చుకోవాలని ఆదేశించారు. విలువైన వస్తువులు ఉన్న షాప్స్‌లో సీసీ కెమెరాలు మరియు అలారం సిస్టం తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# రిజర్వేషన్ తీర్మానంపై హర్షం

**- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్**

తిరుపతి హెల్త్, ఆగస్టు 18 ప్రభాతవార్త: వెనుకబడిన తరగతుల అభివృదే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ స్థానిక సంస్థల ఎన్నికలలో 34 శాతం రిజర్వేషన్ ను క్యాబినెట్‌లో శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఎన్ డి ఏ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదని అన్నారు. లోకల్ బాడీ ఎలక్షన్ వలన 34 శాతం రిజర్వేషన్ గ్రామాలలో ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు బీసీ కులాలకు చెందిన వ్యక్తులకు అవకాశం దక్కుతుందని, అలాగే అర్బన్‌లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 31.1శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో 34 శాతం ఉన్న రిజర్వేషన్ 24 శాతానికి కుదించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వలన బీసీలకు దక్కవలసిన 16800 పోస్టులను బీసీలకు దూరం చేశారని వాపోయారు. గత జగన్ ప్రభుత్వంలో బీసీలను అణిచివేతకు గురి చేశారని ఆరోపించారు. 1983లో పార్టీ ఆవిర్భావం నుంచి బీసీ కులాలను చట్టసభల్లోకి తీసుకు వచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకు దక్కుతుందని, అతను స్ఫూర్తిగా ప్రస్తుత ముఖ్యమంత్రి బీసీ కులాలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు అండదండలుగా నిలిచారని, బీసీ కులాలు టిడిపికి వెన్నుముక అన్నారు. బీసీల హక్కుల కోసం పోరాడిన చరిత్ర ఎన్టీఆర్, చంద్రబాబుకు దక్కుతుందన్నారు.

# సంస్కృత వైభవానికి వేదికగా ఉత్కర్ష మహోత్సవం

## -75 పుస్తకాలు, సంస్కృత యాప్‌ల ఆవిష్కరణ



తిరుపతి విద్య, ఆగస్టు 18 ప్రభాతవార్త: భారతీయ జ్ఞాన సంపదకు మూలమైన సంస్కృత భాషను ఆధునిక అవసరాలకు అనుసంధానం చేస్తూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఉత్కర్ష మహోత్సవం-2026 నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి తెలిపారు. ఆగస్టు 19, 20 తేదీల్లో రెండు రోజులపాటు విశ్వవిద్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో ఈ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. మహోత్సవాన్ని ఆగస్టు 19న మధ్యాహ్నం 3 గంటలకు భారత ప్రభుత్వ న్యాయ, న్యాయశాఖల కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కేంద్ర సంస్కృత విశ్వవిద్యాలయాల చట్టం-2020 ద్వారా ఏర్పడిన మూడు కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయాల మధ్య పరస్పర సహకారం, మేథోమథనం, సంస్కృత భవిష్యత్ ప్రణాళికలపై చర్చలకు ఈ ఉత్సవం వేదికగా నిలుస్తుందని వివరించారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంతో పాటు న్యూఢిల్లీలోని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, శ్రీలాల్ బహదూర్ విద్యాం సుడు కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, రిజిస్ట్రార్లు, విద్వాంసులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆధునిక భారతదేశంలో సంస్కృత విజ్ఞానం, భారతీయ జ్ఞాన పరంపర, ఆధునిక విజ్ఞానశాస్త్రంలో సంస్కృతం ప్రాధాన్యం, సాంకేతిక రంగంలో సంస్కృత వినియోగం, అంతర్జాతీయ స్థాయిలో సంస్కృత భాషకు ఉన్న ప్రాధాన్యంపై చర్చాగోష్టులు నిర్వహించనున్నారు. ప్రాచీన విద్యలను గురుకుల పద్ధతిలో అభ్యసించి మహాపరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విశ్వవిద్యాలయ గురుకుల విద్యార్థి ఎం. వరదరాజన్‌ను సన్మానించడంతో పాటు ఆయన గురువు డా. శ్రీహరి శివరాం దాయగుడేకు గురుదక్షి ణ సమర్పించే కార్యక్రమం ఉద్ఘాటన సభలో నిర్వహించనున్నారు. ఆరుగురు విద్వాంసులను ప్రాచ్యవిద్యాభూషణ బిరుదుతో సత్కరించనున్నారు. మహోత్సవంలో భాగంగా ఆగస్టు 19న సాయంత్రం పద్మశ్రీ అవార్డు గ్రహీత శోభారాజ్ అన్నమాచార్య సంకీర్తనలను ఆలపించనుండగా, ఎం.ఏ. ఆదర్శ భరతనాట్య ప్రదర్శన ఇవ్వనున్నారు. సంస్కృత భాషా వైభవం, భారతీయ జ్ఞాన పరంపర, ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాల్లో సంస్కృతం పాత్ర తదితర అంశాలపై విశిష్ట చర్చలు జరగనున్నాయి. మూడు విశ్వవిద్యాలయాల ఉపకులపతులు ప్రొ. జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, ప్రొ. శ్రీనివాస్ వర్ఖేడి, ప్రొ. మురళీ మనోహర్ పాఠక్ వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. మహోత్సవ కోఆర్డినేటర్ ప్రొ. గణపతిభట్ కార్యక్రమాల వివరాలను వెల్లడిం చారు. అడిషనల్ కోఆర్డినేటర్లు డా. నాగరాజ భట్, డా. భారత భూషణ రథ్, డా. బుల్టిదాస్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో అకడమిక్ డీన్ ప్రొ. రజనీకాంత శుక్ల, రిజిస్ట్రార్ కె. వెంకటనారాయణరావు, ఫైనాన్స్ ఆఫీసర్ ప్రొ. రాధాగోవింద త్రిపాఠి, ఏపీఆర్ఓ డా. కనపాల కుమార్, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ప్రొ. దక్షి ణామూర్తి శర్మ, ఉత్కర్ష మీడియా కమిటీ కన్వీనర్ డా. నందన భట్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ఎన్‌సీసీ బి సర్టిఫికెట్లు అందుకున్న ఎస్‌పీడబ్ల్యు విద్యార్థినులు



తిరుపతి విద్య, ఆగస్టు 18 ప్రభాతవార్త: శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలకు చెందిన 52 మంది విద్యార్థినులు ఎన్‌సీసీ బి సర్టిఫికెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. 2024-26 బ్యాచ్‌కు చెందిన ఈ విద్యార్థినులు ఇంటర్మీడి యట్ విద్యతోపాటు 5వ ఆంధ్ర మహిళా బెటాలియన్ ఆధ్వర్యంలో రెండేళ్లపాటు ఎన్‌సీసీ శిక్షణ పొందారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపల్ డా. సి. భువనేశ్వరి నేతృత్వంలో ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి కల్నల్ అనుజ్ వాధ్వా, పి.అరుల్, నీకి రామ్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. భువనేశ్వరి మాట్లాడుతూ ఎన్‌సీసీ శిక్షణ విద్యార్థినుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలతో పాటు దేశ సేవా స్ఫూర్తిని పెంపొందిస్తుందని అన్నారు. భవిష్యత్తులో దేశ రక్షణ రంగంలో తమ వంతు పాత్ర పోషించేందుకు ఎన్‌సీసీ చక్కటి అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీ ఎఫ్, ఎస్ఎస్‌సీ తదితర నియామకాల్లో ఎన్‌సీసీ సర్టిఫికెట్‌తో ప్రయోజనాలు, అదనపు మార్కులు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌సీసీటీఓ డా. శిరీష, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 21న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

వెంకటగిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త: వెలిగొండ అడవుల్లో వెలసి ఉన్న విష్ణుమూర్తి సమేత శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 21వ తేదీ వరలక్ష్మీ వ్రతము నిర్వహిస్తున్నాము ఆలయం ఈవో ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 6 గంటలకు అభిషేకము, ఆలయంలో పుష్పాలంకరణ, స్వామి అమ్మవారికి ముత్యాల కవచంతో విశేష అలంకరణ చేస్తాము అని చెప్పారు. అమ్మవారికి అన్న ప్రసాద బుట్ట పూజ, ఊంజల సేవ పొందు సేవలు జరుగుతాయి అని వివరించారు.

## అకాడమిక్ ఇన్స్ట్రక్టర్స్ పోస్టులకు...దరఖాస్తులు చేసుకోవాలి

వెంకటగిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త: 2026 - 27 విద్యా సంవత్సరానికి వెంకటగిరి మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో ప్రభుత్వం మంజూరు చేసిన అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ కొండయ్య నాయుడులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో పోస్టులు సెకండ్ గ్రేడ్ ఏడు పోస్టులు మాత్రమే మంజూరు అయిందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 21 తేదీన వెంకటగిరి మండల విద్యాశాఖ కార్యాలయానికి తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. వెంకటగిరి మండలంలోని ప్రాథమిక పాఠశాలలలో ఖాళీగా ఉన్న 07 ఉపాధ్యాయ పోస్టులకు అకాడమిక్ ఇనస్ట్రక్టర్‌లను నియమించుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది. మండలంలోని చిన్నన్నపేట, కె.ఉప్పర పల్లి, లక్ష్మి పల్లి, పాలెం కోట, పత్రపల్లి, ఆర్ఎస్ ఏరియా, వల్లివేడు మెయిన్ పాఠశాలలో ఉన్నట్లు తెలిపారు. ఏదైనా సందేహాలకు మండల విద్యాశాఖ కార్యాలయంను గానీ, మీ గ్రామంలోని పాఠశాల హెడ్మాస్టర్లు సంప్రదించాలని కోరారు.

## మీ అవినీతిని ఎత్తిచూపితే...కుల దూషణలా?

### - బీసీ సంఘం నాయకులు శంకర్ యాదవ్



తిరుపతి హెల్త్, ఆగస్టు 18 ప్రభాతవార్త: భూమున కరుణాకర్ రెడ్డి తిరుపతి జిల్లా ప్రథమ పౌరుడైన కలెక్టర్ వెంకటేశ్వర్ ను డాకు మంగల్ సింగ్ అనే పదజాలంతో దూషించడం మంచి పద్ధతి కాదని, బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టే కార్యక్రమాలు మానుకోవాలని బీసీ సంఘం నాయకులు శంకర యాదవ్ అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కులంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తిని చూసి ఓర్వలేక, కుల అహంకార దూషణలు చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. గత ఎలక్షన్లలో దొంగ ఓట్లు సుమారు 95 వేల పైచిలుకు ఓట్లను తొలగించినందుకు, భూముల కరుణాకర్‌రెడ్డి భూ ఆక్రమణలను బయటపెట్టి ప్రభుత్వం ఆస్తులను స్వాధీనపరుచుకున్నందుకు కలెక్టర్ పైన కక్ష్య గట్టి ఇలాంటి దూషణలు చేస్తున్నారని ఆరోపించారు. కరుణాకర్‌రెడ్డి గత ప్రభుత్వంలో ఎన్ని అన్యాయాలు చేశారో ప్రజలకు తెలుసన్నారు. ఇన్చార్జి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రెండు లక్షల కుటుంబాల భూ సమస్యలు తీర్చి ప్రజల గుండెలలో అన్నదాతగా నిలిచాడని అన్నారు. ప్రభుత్వం లో కరుణాకర్ రెడ్డి నిజంగా సేవ చేసి ఉంటే కార్పొరేటర్లు కూటమి ప్రభుత్వానికి ఎందుకు మద్దతు ఇస్తారని ప్రశ్నించారు. కలెక్టర్, ఇన్చార్జి మంత్రి అయినటువంటి అనగాని సత్యప్రసాద్ పైన చేసిన వ్యాఖ్యలకు కరుణాకర్ రెడ్డి వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో ఆవుల గోపి యాదవ్, కిరణ్ యాదవ్, సాయి రెడ్డి, అవినాష్ యాదవ్, రమణారెడ్డి, శ్రీకాంత్ ఆచారి, చైతు యాదవ్, కరణ్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు తావులేని వాతావరణం కల్పించాలి : ప్రిన్సిపల్



తిరుపతి విద్య, ఆగస్టు 18 ప్రభాతవార్త: విద్యార్థుల మధ్య స్నేహభావం, పరస్పర గౌరవం పెంపొందించడంతోపాటు ర్యాగింగ్‌కు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని శ్రీ పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. టి. నారాయణమ్మ సూచించారు. కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ర్యాగింగ్ పేరుతో తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం వల్ల వారి చదువుతోపాటు మానసిక స్థైర్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు ఒకరికొకరు అండగా నిలుస్తూ స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. కళాశాల ప్రాంగణంలో ర్యాగింగ్‌ను నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రూపొందించిన ర్యాగింగ్ వ్యతిరేక పోస్టర్లు, నినాదాలు ఆకట్టుకున్నాయి. ర్యాగింగ్‌కు పాల్పడబోమని, దానిని ప్రోత్సహించబోమని, ర్యాగింగ్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ డా. కే. వసుధ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు డా. భద్రమణి, డా. విద్యుల్లత, డా. సునీత, డా. దివ్యవాణి, కమిటీ సభ్యులు డా. వై. జయశ్రీ, డా. జి. లక్షీ ్మ సంధ్య, డా. ఎన్. వరప్రసూన, డా. పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల సమయంలో...మీసేవలు అమోఘం

### -కూరగాయల దాతలతో అదనపు ఈఓ చౌదరి



**తిరుమల, ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే బ్రహ్మోత్సవాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు, దాతలు, సేవా సంస్థలు సమన్వయంతో ఒక బృందంగా పనిచేయాలని టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు.

**అన్న ప్రసాద వితరణలో** కూరగాయల దాతల సేవలు అత్యంత కీలకమని ఆయన తెలిపారు. కూరగాయల సరఫరా, రవాణా, నిల్వ, వినియోగం, నాణ్యత, భవిష్యత్ అవసరాలు తదితర అంశాలపై దాతలతో చర్చించారు. కూరగాయలను అందిస్తున్న దాతల సేవలను అభినందిస్తూ మరింత ప్రోత్సహించేలా దాతలను లడ్డూ ప్రసాదాలతో సత్కరించి, శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేశారు.



## సర్ నోటీసులుపై విచారించిన శిరీష

వెంకటగిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త:

సర్ 2026 కార్యక్రమంలో భాగంగా నోటీసులు జారీ చేసిన వారిని తహసిల్దార్ పి శిరీష చింతగుంట గ్రామం వెళ్లి విచారించారు. ఆధారాలు చూపి ఓటును క్రమబద్ధీకరించుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరూ విఆర్ఓ దగ్గరికి వెళ్లి ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు కార్డులను చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదులదే కీలక పాత్ర



తిరుపతి విద్య, ఆగస్టు 18 ప్రభాతవార్త: రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలని తుడా చైర్మన్ డా. చమరపాక దివాకర్ రెడ్డి అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల హక్కులు, ప్రయోజనాలను కాపాడుతూ ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవాదుల బాధ్యత ఎంతో గొప్పదని పేర్కొన్నారు. తిరుపతి కచ్చపీ సమావేశ మందిరంలో అనంత న్యాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇంజనీరింగ్, వైద్య విద్య వంటి కోర్సుల వైపు విద్యార్థులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయ విద్యను ఎంచుకుని సమాజానికి సేవ చేయాలనే లక్ష ్యంతో ముందుకు సాగుతున్న విద్యార్థులు అభినందనీయులని దివాకర్‌రెడ్డి అన్నారు. న్యాయ విద్య ఎంతో ఉత్కృష్టమైనదని, న్యాయవాద వృత్తిలో రాణించాలంటే చట్టాలపై పట్టు సాధించడంతో పాటు సమాజంలో జరిగే ప్రతి పరిణామాన్ని సునిశితంగా పరిశీలించే దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తిరుపతిలో నిర్మాణంలో ఉన్న జిల్లా కోర్టు భవనాల భూమిపూజ కార్యక్రమం సందర్భంగా 15 రోజులపాటు అవిశ్రాంతంగా పనిచేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం తన సేవలను ప్రశంసించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన కళాశాల పూర్వ విద్యార్థిని, ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన మోహన్‌లక్షి ్మ మాట్లాడుతూ తాను ఈ స్థాయికి చేరుకోవడంలో కళాశాల అధ్యాపకుల మార్గదర్శకత్వం కీలక పాత్ర పోషించిందన్నారు. న్యాయస్థానాల్లో సివిల్, క్రిమినల్ కేసుల వాదనలు, తీర్పులను అర్థం చేసుకోవడంలో కళాశాలలో నేర్చుకున్న అంశాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా. నటరాజ రెడ్డి మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు సమాజానికి మార్గనిర్దేశకులుగా ఉన్నత ప్రమాణాలతో ఎదగాలని అన్నారు. సమయపాలన, క్రమశిక్షణ, నిబద్ధతను అలవర్చుకుంటే వృత్తిలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా. సిరి కుమార్ మాట్లాడుతూ న్యాయ విద్యపై విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోందని, వృత్తిలోకి ప్రవేశించిన తర్వాత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ద్వితీయ సంవత్సరంవిద్యార్థి కె. గురురాజు, విజయ్ బృందం ప్రదర్శించిన ఇంద్రజాలం, మిమిక్రీ ఆకట్టుకున్నాయి.

## జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ



తిరుపతి, ఆగస్టు 18ప్రభాత వార్త: తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాల యం లో మాదకద్రవ్యాల దుర్విని యోగానికి వ్యతిరేకంగా జాతీ య ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, బోధనా బోధనేతర సిబ్బందిలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడం ప్రధాన లక్ష ్యంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్సీ బల్లి

వెంకటగిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. లోకేష్‌తో పలు రాజకీయ అంశాలపై చర్చించారు. వెంకటగిరి, గూడూరు నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంత్రికి ఎమ్మెల్సీ వివరించారు.

## జిల్లా పెయింటింగ్ పోటీలో విద్యార్థుల విజయం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పెయింటింగ్ పోటీల్లో శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 3వ తరగతి విద్యార్థిని ఎన్.ప్రజ్ఞశ్రీ ప్రత్యేక బహుమతి, ఎన్.ధ్రువ చాణక్య ద్వితీయ బహుమతి సాధించారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి, ఏజీఎం సురేష్ అభినందించారు.



## పూటకో మాట, పూటకో పార్టీ మారే అక్కినపల్లి : బొమ్మగుంట రవి



తిరుపతి హెల్త్, ఆగస్టు 18 ప్రభాతవార్త: పూటకో మాట, పూటకో పార్టీ మారే అక్కినపల్లి లక్ష ్మయ్య భూమన కరుణాకర్ రెడ్డి గురించి మాట్లాడడం హాస్యాస్పదమని, వైఎస్ఆర్ వీరాభిమాని, రాజీవ్ గాంధీ రజక సహకార సంఘం అధ్యక్షులు బొమ్మగుంట రవి అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొమ్మగుంట రవి మాట్లాడుతూ ఎప్పుడూ కులాల గురించి కరుణాకర్ రెడ్డి ఎప్పుడు ప్రస్తావించడని, సంఘాల పేరుతో కలెక్టర్‌కి కులాల్ని అంటగట్టిన వ్యక్తులు బీసీ సంఘాల నాయకులే అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నీడన చేరే వ్యక్తి అక్కినపల్లి లక్ష ్మయ్య అన్నారు. ప్రశాంతంగా ఉన్న తిరుపతిలో కులాల చిచ్చును ప్రేరేపిస్తున్నది కుల సంఘ నాయకులే గాని, కరుణాకర్ రెడ్డి కాదు అన్నారు. అక్కినపల్లి లక్ష ్మయ్య తన ద్వారణి మార్చుకోవాలని మార్చుకోకపోతే ఎక్కడి నుండి వచ్చావో అక్కడికే వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ఐదు సంవత్సరాలు వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కరుణాకర్ రెడ్డి దగ్గర చేరిన నువ్వు కరుణాకర్ రెడ్డి గురించి నీకు తెలియదా? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పాంచజన్య, అబ్బు, చంగల్ రాయులు, మహేష్, రమేష్, లోకేష్, మల్లికార్జున, విగ్నేష్, ధనుష్, లోక తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలకు... మాంస ఉత్పత్తుల తయారీపై శిక్షణ



తిరుపతి విద్య, ఆగస్టు 18 ప్రభాతవార్త: గ్రామీణ మహిళలు మాంస ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌లో నైపుణ్యాలు పెంపొందించుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. విశ్వవిద్యాలయంలోని వెటర్నరీ సైన్స్ కళాశాల లైవ్‌స్టాక్ ప్రోడక్ట్స్ టెక్నాలజీ విభాగంలో ఈ నెల 20వ తేదీ వరకు శిక్షణ కొనసాగనుంది. ఐసీఏఆర్‌జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ అకాడమీ, హైదరాబాద్ ఆధ్వర్యంలోని షెడ్యూల్డ్ కాస్ట్స్ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రైతులు, నిరుద్యోగ యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలకు మాంస ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారు చేసి మార్కెటింగ్ చేసుకునే విధానాలపై శిక్షణ ఇవ్వడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన విశ్వవిద్యాలయ ఎక్స్‌టెన్షన్ డైరెక్టర్ డా. బి. శోభామణి మాట్లాడుతూ ముడి మాంసాన్ని సురక్షి తమైన, వినియోగానికి అనుకూలమైన, ఆకర్షణీయమైన ఉత్పత్తులుగా మార్చడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చన్నారు. విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ డా. వి. వైకుంఠరావు మాట్లాడుతూ విలువ ఆధారిత మాంస ఉత్పత్తులతో ముడి పదార్థాల నిల్వ కాలాన్ని పెంచడంతో పాటు మార్కెట్ అవకాశాలను విస్తరించుకోవచ్చన్నారు. వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. మాలకొండయ్య మాట్లాడుతూ శిక్షణలో మాంస ప్రాసెసింగ్ సాంకేతికతలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, పారిశ్రామిక అవకాశాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. లైవ్‌స్టాక్ ప్రోడక్ట్స్ టెక్నాలజీ విభాగాధిపతి డా. జి. విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునిక మాంస ప్రాసెసింగ్ పరికరాల వినియోగం, పరిశుభ్రమైన తయారీ విధానాలు, నాణ్యత, ఆహార భద్రత, ప్యాకేజింగ్, లేబులింగ్‌పై ప్రత్యక్ష శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డా. గంగరాజు, డా. కె. సుధీర్, డా. నవీన్, డా. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో బిసిలకు సముచిత స్థానం



తిరుపతి, ఆగస్టు 18ప్రభాతవార్త: చట్టసభల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ పునరుద్ధరించినందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రికి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుక బడిన వర్గాల హక్కులను పరిరక్షి స్తూ, 34 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు బిసి ల తరఫున ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు. స్థానిక సంస్థలు ఇతర కీలక రంగాలలో 34 శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణ అనేది కేవలం ఒక నిర్ణయం మాత్రమేకాదని, ఇదిబిసిలఆత్మగౌరవా నికిదక్కినగొప్పవిజయమనిభావిస్తున్నా మన్నారు.

